
శనివారం 12.07.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 95 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

మంత్రి లోకేష్ పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ప్రజలు నేతలను కుటుంబ సభ్యుల్లా ఆహ్వానించటం, లోకేష్ నాయకత్వం పట్ల గాఢమైన నమ్మకాన్ని చాటుతోంది. ఇది ప్రజల మనసులో ఏర్పడిన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**

# జనమే బలం


**బలమైన ఆర్థిక వనరు జనాభానే**

**జనాభా నిర్వాహణకు ఉత్తమ పాలసీలు అమలు**

**నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా.. నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా**

**దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి**

**ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం–మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి : సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని

3లో

## ఆదాయం పెరగాలి

**ఆదాయార్జన శాఖల్ని యూజర్ ఫ్రెండ్లీగా మార్చండి**

**సొంత ఆదాయాలు పెరగాలి...కేంద్ర నిధులు తేవాలి**

**రూ.180 కోట్ల విలువైన నరేగా పనులు రీ-ఓపెన్ చేయించాం**

మిగతా 2లో...



# హిందీ మన ఉనికికి బలం

**మాతృభాష అమ్మ... రాజభాష హిందీ పెద్దమ్మ**

**రాజకీయాల కోసం మాత్రం హిందీని వ్యతిరేకిస్తాం**

**హిందీని వ్యతిరేకించడం భవిష్యత్ తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**



**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్) :** 'మనం మాట్లాడే ప్రతి భాష జీవ భాషే.. రాజ భాష మాత్రం హిందీనే. మనం ఇంట్లో మాట్లాడుకునేందుకు మాతృ భాష ఉంటే, ఇంటి సరిహద్దు దాటితే మాట్లాడుకోవడానికి హిందీ అవసరం అవుతుంది. మనమంతా విడిపోవడానికి దారులు వెతుకొంటుంటే.. దేశం మొత్తాన్ని ఏకం చేయడానికి హిందీ దారులు వెతుకుతుంది. అలాంటి భాషను స్వాగతిస్తున్నాను. హిందీ మనది.. హిందీని ప్రేమిద్దాం.. హిందీని ముందుకు తీసుకువెళ్దామ'ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మాతృ భాష అమ్మ అయితే రాజ భాష హిందీ పెద్దమ్మ లాంటిదన్నారు. శుక్రవారం హైదరాబాద్, గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో మిగతా 2లో...

# ప్రజల మనస్సుల్లో విశ్వాస యాత్ర

**ప్రతి సమస్యకు పరిష్కారం .. ప్రతి ఇంటికి ఒక హామీ**

**ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర.**



**ధర్మవరం (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూటమి పాలనకు ఒక సంవత్సరం పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు ధర్మవరం పట్టణంలో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తిక్కస్వామి నగర్లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థించిన మంత్రి, 7వ వార్డు తిక్కస్వామినగర్ నుంచి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మిగతా 2లో...



# నారా లోకేష్ నాయకత్వం...

# రాష్ట్రాభివృద్ధికి మార్గదర్శకం

**కూటమి ప్రభుత్వం ప్రజలతోపాటు... రాష్ట్రాభివృద్ధి పథంలో శక్తివంతమైన అడుగులు**

**తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల మద్దతుతో ముందుకుసాగుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి**

**సుపరిపాలనకు ప్రతి అడుగూ ప్రజల మద్దతుతోనే - ఇది కూటమి ప్రభుత్వ విజయరహస్యం!**

**తెనాలి,(జర్నలిస్ట్‌ఫైల్):** రాష్ట్రాభివృద్ధికి అక్షరాలకు దిక్సూచి లాంటి నాయకత్వం అవసరం. అదే నేతృత్వాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్నారు. ప్రజల ఆశయాలను కార్యరూపంలోకి తేవాలనే సంకల్పంతో, వికాసాన్ని లక్ష్యంగా చేసుకుని, శ్రేయస్సును ధ్యేయంగా మలుచుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. ఈ దిశగా పాలనను ప్రజల మెట్లవరకూ తీసుకెళ్లే మహాయాత్రకు శుభారంభంగా నిలుస్తోంది సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమం. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శనంలో, యువనాయకుడు మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో, తెనాలి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రజల గుండెల్లోకి చేర్చుతున్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం అనే మూడు కీలక సూత్రాలను సమపాళ్లలో మేళవించిన ఈ తొలి అడుగు, ప్రజా సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారాలకే కాదు ి విశ్వాసానికి, అభివృద్ధికి, భవిష్యత్‌కు బలమైన పునాది. మిగతా 2లో...

# చట్టాల అమలు మరింత సులభతరం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన చట్టాల సరళీకరణలో భాగంగా సులభతర వాణిజ్యం కింద డి రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ అంశాలపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి(కోఆర్డినేషన్)కేబినెట్ సెక్రటేరియట్ మరియు టాస్కుఫోర్సు కమిటీ సభ్యులు మనోజ్ గోవిల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ల నేతృత్వంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డీ రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ కు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేయడం ముందుందని పేర్కొన్నారు. కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనువుగా సులభతర వాణిజ్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా పాత చట్టాల్లో మార్పులు చేర్పులు,సరళీకరణ చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం డీ రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ పై కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్కుఫోర్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ చట్టాల అమలును మరింత సులభతరం చేయడం ద్వారా ప్రజలకు వాణిజ్య వేత్తలకు ఉపయోగపడే విధంగా కృషి చేయడం జరుగుతుందని కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ బిల్డింగ్ కోడ్ ను అమలులోకి తెచ్చిందని దానిని రాష్ట్రాలు పూర్తి స్థాయిలో అనుసరించి వివిధ బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిప్రమాద సంబంధిత భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని మనోజ్ గోవిల్ సూచించారు.



ఈసమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ వివిధ చట్టాల డీ రెగ్యులేషన్ మరియు కంప్లెయెన్స్ రిడక్షన్ కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ జన్ విశ్వాస్ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర స్థాయి చట్టాల్లో మార్పులు చేర్పులు చేపట్టి ఆయా చట్టాల సరళీకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే 76 చట్టాల్లో మార్పులు చేర్పులు చేసి సరళీకరణకు ప్రతిపాదించడం జరిగిందని వాటిలో ఎక్సైజ్ శాఖలో 18,భూగర్భ గనులు 19,కార్మిక ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్ శాఖలో 21,సహకార శాఖలో 4,ఇంధన శాఖలో 3 చట్టాలను ప్రతిపాదించినట్టు సిఎస్ పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు సాంకేతికతను మరింత చేరువ చేసి తద్వారా సకాలంలో మెరుగైన సేవలు అందించడంలో ముందుందని ముఖ్యంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా మిగతా 2లో...

**జీఎస్టీ వసూళ్లలో..**

# ఏపీ రోల్ మోడల్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** జీఎస్టీ వసూళ్లలో ఏపీ దేశానికి రోల్ మోడల్ గా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన కేంద్ర- రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఏ, కేంద్ర రాష్ట్రాల జీఎస్టీ అధికారులు హాజరయ్యారు. 3లో...




# నారా లోకేష్ నాయకత్వం... రాష్ట్రాభివృద్ధికి మార్గదర్శకం







**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేగంగా, నిర్ణయాత్మకంగా అడుగులు వేస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తూ "సుపరిపాలన – తొలి అడుగు" కార్యక్రమం తొమ్మిదో రోజు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించిందన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తైన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్సీ ఆలపాటి, శుక్రవారం 10వ, 11వ వార్డుల్లో పర్యటించి ప్రజల అభిప్రాయాలు సేకరించారు. వార్డు పర్యటనలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరిముల్లా, నియోజకవర్గ పరిశీలకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు తోడుగా ఉన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. వృద్ధాప్య పెన్షన్, తల్లికి వందనం వంటి పథకాల అమలులో సమస్యలు ఉన్నవారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులతో చర్చించారు.

**ప్రజల ఆదరణ.. ప్రభుత్వానికి ఉత్తేజం**

గురవయ్య కాలనీ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఆలపాటి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ –"ప్రతి ఇంటిలోనూ ప్రజలు కుటుంబ సభ్యులా స్వాగతించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇది కూటమి పాలనపై ఉన్న నమ్మకానికి బలమైన నిదర్శనం. 4000 రూపాయల పెన్షన్, ఉచిత గ్యాస్ కనెక్షన్, తల్లికి వందనం, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు – ఇవన్నీ మంత్రివర్యులు నారా లోకేష్ తేలికపాటి మాటలతో కాదు, స్పష్టమైన కార్యాచరణతో అమలు చేస్తున్నారు," అని వ్యాఖ్యానించారు.

**లోకేష్ బాబు నాయకత్వం ప్రజల్లో నమ్మకం పెంచింది**

మెగా డీఎస్సీ ద్వారా ఉపాధి అవకాశాలు, పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ కల్పన... ఐటీ రంగంలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం.. గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు ు ఇవన్నీ లోకేష్ నాయకత్వానికి తార్కాణాలుగా నిలుస్తున్నాయని ఆలపాటి పేర్కొన్నారు. తెనాలి నియోజకవర్గ అభివృద్ధిపై లోకేష్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు.

**టిడ్కో గృహాలపై చర్యలు, ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం**

తెనాలిలో నిర్మించాల్సిన 1400 టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు, లబ్ధిదారులపై బ్యాంకుల ఒత్తిడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఇక, వచ్చే ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు.

**ప్రజల చైతన్యం... కూటమికి తోడుగా**

ప్రజల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యం, పాలనపై అవగాహన స్పష్టంగా కనిపిస్తోందని, ప్రభుత్వ విధానాలపై ప్రజల మద్దతు ఆశాజనకంగా ఉందని ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని అధికారులతో చర్చించడం ద్వారా ప్రత్యక్ష పరిపాలనకు నూతన ప్రమాణాలు స్థాపిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మహమ్మద్ కుద్దూస్, జొన్నాదుల మహేష్, కౌన్సిలర్లు అన్నం పిన్నారావు, దీవి అనిత, బోయపాటి అరుణ, మహిళా నాయకురాలు జెట్టి రేణుక, ఎస్సీ నేత నలకుర్తి రమేష్, కుదరవల్లి శ్రీనివాసరావుతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.





# హిందీ మన ఉనికికి బలం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన రాజ్య భాషా విభాగం స్వర్ణోత్సవ సమ్మేళనంలో విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ వైస్ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ "దేశ ప్రజలందరికీ రాజ భాష స్వర్ణోత్సవ శుభాకాంక్షలు. మన దేశం రకరకాల సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనం. మనం తాగే నీటి రుచి ప్రతి కిలోమీటర్ కి మారిపోతే, మనం మాట్లాడే భాష మాత్రం ప్రతి అడుగుకీ మారిపోతుంది. ఈశాన్య రాష్ట్రం అయిన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 50కి మించి భాషలు వాడుకలో ఉన్నాయి. వారంతా కామన్ ల్యాంగ్వేజ్ గా మాత్రం హిందీనే వాడతారు. మన దేశాన్ని బ్రిటీష్ వారు పాలిస్తున్న సమయంలో ఐరోపా ఖండం నుంచి ఎన్నో మిషనరీలు తెలుగు రాష్ట్రాలకి వచ్చాయి. తెలుగు భాషా పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులు వద్ద ఉత్తరాంధ్ర గిరిజన భాష అయిన సవర నేర్చుకుని ఆ భాషలో వారి ధార్మిక గ్రంథాలు అనువదించారు. మన భాషలు నేర్చుకోవాలన్న ఆసక్తి విదేశీయులకి ఉంటుంది.

ఉద్యోగాలు, వ్యాపారాల కోసం ఇతర దేశాలకి వెళ్లినప్పుడు అక్కడ భాషలు నేర్చుకుంటున్నాం. మన దేశానికి చెందిన హిందీ భాష నేర్చుకోవడానికి మాత్రం భయపడుతున్నాం. హిందీ నేర్చుకునేందుకు ఎందుకు దాక్కుంటున్నాం? హిందీని ఎందుకు ద్వేషిస్తున్నాం? హిందీ నేర్చుకోమని ఎవరినీ బలవంతం చేయడం లేదు. హిందీ ఎవరైనా తేలికగా అర్థం చేసుకోగలిగే భాష. ఉద్యోగాల్లో లబ్ధి కోసం, సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అవడం కోసం హిందీని వాడుకుంటాం. హిందీ ద్వారా లాభం ఉన్నప్పుడు దాన్ని ఏ సంకోచం లేకుండా ఉపయోగిస్తున్నాం. అదే హిందీని చిల్లర రాజకీయాల కోసం వ్యతిరేకిస్తున్నాం.



**పర్షియన్, ఉర్దూ భాషల్ని ఆమోదిస్తున్నాం... హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటున్నాం**

నాగరికత ముసుగులో ఆంగ్లం మనది అనుకుంటున్నాం. హిందీని మాత్రం మనది అని అనుకోవడం లేదు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతం అయ్యింది. ఒక పంజాబీ అయిన భగత్ సింగ్ భారతదేశానికి పోరాట స్ఫూర్తి అయ్యారు. రాజస్థాన్ లోని మహా రాణా ప్రతాప్ దేశ సరిహద్దులకు రక్షణ అయ్యారు. డాక్టర్ అబ్దుల్ కలాం మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఎదిగారు. మద్రాస్ ప్రెసిడెన్సీ ద్రావిడ ప్రాంతానికి చెందిన పింగళి వెంకయ్య గారు చేసిన మువ్వన్నెల జెండా భారత దేశానికి తిరంగ అయ్యింది. విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం అన్ని భాషలు, మాండలికాల గోడల్ని ఛేధించుకుంటూ వెళ్లిపోతున్నాం. ఇలాంటి సమయంలో హిందీ వ్యతిరేకత రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుంది. హిందీ నేర్చుకోవడం మన ఉనికి కోల్పోవడం కాదు. మన ఉనికికి మరింత బలాన్ని చేకూర్చడం. మరో భాషని అంగీకరించడం ఓడిపోవడం కాదు.. కలసి ప్రయాణం చేయడం. హిందీ రాజ భాషగా ఉండడం సబ్మిషన్ కాదు యాడిషన్. ఆంగ్ల భాష చేర్చుకుని ఐటీ రంగంలో అభివృద్ధి సాధించాం. దేశంలో థర్డ్ హయ్యస్ట్ ల్యాంగ్వేజ్ నేర్చుకోవడం వల్ల ఉపయోగాలే ఉంటాయి. పర్షియన్, ఉర్దూ భాషలను ఆమోదించి హిందీని మా మీద రుద్దుతున్నారు అని మాట్లాడడం అవివేకం. హిందీ సినిమా వ్యాపార ఆదాయంలో 31 శాతం– హిందీలోకి అనువాదమైన దక్షిణ భారత భాషా చిత్రాల ద్వారానే వస్తోంది. తద్వారా దక్షిణాది చిత్ర పరిశ్రమకి ఆదాయం కూడా వస్తుంది. వ్యాపారానికి హిందీ కావాలి. నేర్చుకోవడానికి మాత్రం వద్దు అనే ధోరణి తగదు. హిందీ భాష పట్ల నాకున్న గౌరవం, కమిట్మెంట్ చూపేందుకే నేను ఖుషీలో 'ఏ మేరా జహా..' పాట పెట్టాను. మాతృ భాష తెలుగు అయితే రాజ భాష హిందీ అని చెప్పే ప్రయత్నం చేశా" అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన హిందీ భాషావేత్త మాణిక్యాంబ , తమిళనాడుకు చెందిన హిందీ భాషావేత్త అనంతకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనస్సుల్లో విశ్వాస యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఇతర ఎన్డీఏ కూటమి నేతలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కూటమిగా ప్రభుత్వాన్ని నడుపుతూ, ప్రజల అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్న నేతల ఐక్యత ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. 6 వార్డుల్లో గడప గడపకూ వెళ్లిన మంత్రి సత్య కుమార్ యాదవ్ శివనగర్, సంజయ్ నగర్, గాంధీనగర్, ఇందిరానగర్, పిఆర్‌టి వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. పెండింగ్ సమస్యలపై తక్షణమే సంబంధిత శాఖల అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి పాదయాత్రలో ప్రజలు పేర్కొన్న ప్రధాన సమస్యలైన మురికి కాలువల శుభ్రత మరియు కాలువల నిర్మాణం,
పాడైపోయిన సీసీ రోడ్ల పునర్నిర్మాణం, తాగునీటి సరఫరాలో లోపాలు, పాడైపోయిన విద్యుత్ స్తంభాల మూలంగా ఏర్పడిన సమస్యలు, ముఖ్యంగా చేనేత కార్మికుల విద్యుత్ సమస్యలు, కొత్త విద్యుత్ స్తంభాల అవసరం,
వితంతువుల పెన్షన్, వృద్ధాప్య, అంగవైకల్య పెన్షన్లు,
ప్రధాన రహదారుల్లో కల్వర్టుల నిర్మాణం,
ఆరోగ్య సేవల లోపాలు, ఈ అంశాలన్నింటిపై మంత్రి ప్రత్యక్షంగా స్పందించారు. తక్షణమే అధికారులతో మాట్లాడి, పరిష్కార మార్గాలను సూచించడంతో పాటు తన కార్యాలయ సిబ్బంది పర్యవేక్షించేలా ఆదేశించారు.

**కూటమి పాలనలో ప్రజల జీవితం మార్పు**

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... "ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజల జీవితాల్లో మార్పు ప్రారంభమైంది. అరాచక పాలనకు తెరదించి, అభివృద్ధి – సంక్షేమాన్ని సమంగా తీసుకొస్తున్నాం. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించడమే మా బాధ్యత. ధర్మవరం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడంలో నిరంతర కృషి చేస్తాను, ఇప్పటివరకు రూ.110 కోట్ల రూపాయలతో విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రణాళిక



ప్రభుత్వానికి సమర్పించబడింది. రూ. 9 కోట్లతో ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా రోడ్లు, కాలువల అభివృద్ధి పనులు ప్రారంభించబడ్డాయి. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డీసిల్టింగ్, మురుగు నీటి కాలువల క్లీనింగ్ కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఎక్స్‌టెండెడ్ ఏరియాల్లో విద్యుత్, రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ – గత ప్రభుత్వ పాలనలో పట్టణ అభివృద్ధికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. మంత్రిగారి నాయకత్వంలో మళ్లీ ప్రజల విశ్వాసం తెచ్చుకున్నాం. ప్రజల ఇంటి వద్దకే పాలనను తీసుకెళ్లిన ఈ పాదయాత్ర ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. తదనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ – "కూటమిగా పనిచేసే మన లక్ష్యం ఒక్కటే – ప్రజలకు మేలు. మంత్రిగారు చేసిన ఈ పాదయాత్ర ద్వారా ప్రజల మనస్సుల్లో మళ్లీ విశ్వాసం నాటబడింది. ప్రజల సమస్యలపై స్పందిస్తున్న నేతలతో రాష్ట్రానికి మంచి జరుగుతుంది", అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, మండలాల అధ్యక్షులు చంద్ర, రాము, భాస్కర, ఓబులేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర్, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, నరేంద్ర, ఫణి కుమార్, జనసేన నాయకులు రాజారెడ్డి, శ్యామ్, డిష్ రాజు, ఎన్డీఏ కూటమి మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆదాయం పెరగాలి




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** సంస్కరణల అమలు ద్వారా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం అందిస్తూ..అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ..ఆదాయార్జన శాఖల ద్వారా మరింత రెవెన్యూ పెరగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, అటవీ శాఖలపై చంద్రబాబు సమీక్షించారు. ఆయా శాఖల్లో ఆదాయార్జనకు సంబంధించి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సముపార్జన అనేది ఎంత వరకు చేయగలిగామనే అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని ఆదాయార్జన శాఖలు సొంతంగా ఆదాయాలు పెంచుకోవడం పైనా దృష్టి సారించాలి. ఆదాయ సముపార్జనలో ఉన్న లీకేజీలను గుర్తించి.. వాటిని నివారిస్తూ.. రాష్ట్రానికి ఆదాయం పెంచేలా చూడాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయాలను ఎలా ఆర్జించాలనే అంశాలపై దృష్టి సారించాలి. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి ఎలా నిధులు ఉన్నాయో గుర్తించి ..ఆ మేరకు ప్రతి పైసాను రాష్ట్రానికి తెచ్చుకునేలా కార్యాచరణ అమలు చేయాలి. రాష్ట్ర సొంత ఆదాయాలు పెంచుకుంటూనే.. కేంద్ర నిధులపై దృష్టి పెడితే .. రాష్ట్ర ఖజానా కు నిధుల ఇన్ ఫ్లో పెరుగుతుంది. ఈ దిశగా అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.

**రూ.180 కోట్ల విలువైన ఉపాధి పనుల బిల్లులు వచ్చేలా చేశాం** "2014–19 మధ్య కాలంలో చేపట్టిన రూ. 180 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను గత ప్రభుత్వం నిలిపేసింది. దీని వల్ల ఆ డబ్బులు కేంద్రం నుంచి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఆగిపోయిన ఉపాధి హామీ పనులను తిరిగి రీ–ఓపెన్ చేయించాం. ఏడాది పాటు నిరంతరం ఫాలో అప్ చేయడం వల్ల 3.52 లక్షలకు పైగా పనులను మళ్లీ రీ–ఓపెన్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా ప్రాసెస్ చేయాలి. ఓ నెల రోజుల్లోగా ఈ పనులకు సంబంధించిన రూ.180 కోట్లు వచ్చేలా చేయాలి. ఇక గత ఏడాది లానే ఈసారి కూడా గ్రామాల్లో నరేగా పనులను ప్రాధాన్యతల వారీగా గుర్తించి.. గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్, ఇసుక, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల లాంటి శాఖల్లో సంస్కరణలు తెచ్చాం. ఇవి సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతోంది. రాష్ట్రానికి కొంత మేర ఆదాయం పెరిగింది. ప్రజలతో నిత్యం సంబంధం కలిగి ఉండే ఆదాయార్జన శాఖల పనితీరు మెరుగ్గా ఉండాలి. ఆయా శాఖల పనితీరు మీద ప్రజల్లో సంతృప్తి స్థాయి కూడా పెరగాలి. ప్రస్తుతం అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పంపిణీ వంటి వాటిల్లో సంతృప్తి స్థాయి 90 శాతం దాటింది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, గనులు వంటి శాఖల్లో కూడా సంతృప్త స్థాయి కూడా 90 శాతం వచ్చేలా అధికారులు పని చేయాలి." అని చంద్రబాబు ఆదేశించారు.

**అధికారులు సమర్థ నాయకత్వం అందించాలి :** "ఆదాయార్జన శాఖలను లీడ్ చేస్తున్న అధికారులు వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ శాఖలకు చెందిన అధికారులు చక్కటి నాయకత్వం అందిస్తే.. ఆయా శాఖల పని తీరు మరింత మెరుగ్గా ఉంటుంది. ఆయా శాఖల్లో ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అన్నారు. నాయకులుగా ఆలోచించి..పని చేస్తే..ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం లభిస్తుంది. రాష్ట్రానికి అభివృద్ధి ఎంత ముఖ్యమో.. సంక్షేమమూ అంతే ముఖ్యం. రెండు సమపాళ్లల్లో ఉండాల్సిందే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్రాన్ని మరింత ప్రగతి బాటన పయనించే విధంగా పని చేయాలి." అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చట్టాల అమలు మరింత సులభతరం

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే 520 సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందని సిఎస్ విజయానంద్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ శాఖలో డిజిటల్ సాంకేతికతను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ముఖ్యంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద వివిధ పరిశ్రమలు,సంస్థల స్థాపనకు ముందుకు వచ్చే వ్యాపార వాణిజ్య వేత్తలు వివిధ అనుమతులకై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సకాలంలో అవసరమైన అన్ని అనుమతులు ఆన్లైన్ సింగిల్ విండో విధానం ద్వారా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.

సమావేశంలో మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి,పరిశ్రమలు,కార్మిక,అగ్నిమాపక తదితర శాఖలకు సంబంధించిన చట్టాల సరళీకరణకు చేపడుతున్న మార్పులు చేర్పులపై ఆయా శాఖల కార్యదర్శులు వివరించారు.

ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము,ముఖ్య కార్యదర్శులు కుమార్ విశ్వజిత్,ఎస్ సురేశ్ కుమార్,కార్యదర్శులు డా.ఎన్.యువరాజ్,ప్రతిభా దేవి,డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ మురళి, కార్మిక,మున్సిపల్ పరిపాలన శాఖ అధికారులు శేషగిరి బాబు, జి.సంపత్ కుమార్,కేంద్ర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనమే బలం










(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మన బలం మానవ వనరులు:** 1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. 'ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు... అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది' అని ముఖ్యమంత్రి అన్నారు.

**యువశక్తి తగ్గి...వృద్ధులు పెరుగుతున్నారు :** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి' అని సీఎం వివరించారు.

**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు :** పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. 'జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ. 12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు' అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు.

**అగ్రస్థానంలో భారతీయులే :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. 'అమెరికాలో 43 దేశాలకు చెందిన 125 మంది బిలీనియర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభా పరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ... సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తాం. ప్రపంచంలో ఉన్నవారిని కలుపుకుని చూసుకుంటే గ్రోత్‌రేట్‌లో 4వ స్థానంలో ఉన్నాం. మనం తీసుకునే పబ్లిక్ పాలసీలు ఆర్థిక అసమానతలు తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వగలిగినప్పుడే నిజమైన సుస్థిరత సాధ్యమవుతుంది.' అని అన్నారు.

**ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు :** జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆసక్తి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్నల్లి కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి :** ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రానురాను అవి కనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 'గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు.' అని అన్నారు.

**మహిళల కష్టాన్ని గుర్తించాం.. :** తాను మహిళా పక్షపాతిని, కొందరు మగవాళ్లు ఇంటి బాధ్యత అంతా ఆడవాళ్లదే అన్నట్టు వ్యవహరిస్తారని, అది సమంజసం కాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేమనని, మగవారితో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. 'సాఫ్ట్ వేర్ రంగంలో భర్తల కంటే భార్యల ఆదాయమే ఎక్కువ ఉంది. మహిళా శక్తి గుర్తించి న్యాయం చేసిన టీడీపీ. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ పెట్టారు. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘాలు పెట్టి ఆర్థిక చేయూత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేప్పుడు పడిన కష్టం చూసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకూడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మహిళలకు కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆర్టీసీ కండక్టర్లుగా నియమించాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు.

**సభికులతో ముఖాముఖి.. :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తొలి సదస్సుకు వచ్చిన వారితో ముఖ్యమంత్రి కాసేపు మాట్లాడారు. జనాభా నిర్వహణపై వాళ్ల అభిప్రాయాలు అడిగారు. ఈ క్రమంలో కొందరు తమ అభిప్రాయాలు చెప్పడంతో పాటు.. కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'నేను ఇటీవల కుప్పం వెళ్లినప్పుడు ఒక ఉమ్మడి కుటుంబాన్ని చూశా. మూడు తరాలవారు కలిసి ఉంటున్నారు. పనులే కాదు సంపద కూడా వారు పంచుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఎక్కువ మంది ఉంటే తక్కువ డబ్బు ఇస్తున్నాయి. ఇకపై జనాభా నియంత్రణ కాకుండా జనాభా నిర్వహణ విధానంతో ముందుకెళతాం. జనాభా పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎక్కువ మంది పిల్లలను కనేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం. పిల్లలు ఇంటికి సంపద. పిల్లలు పుడితే ఇంటికి కళ వచ్చిందని సంబరాలు చేసుకునేవాళ్లం. ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారు. ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడు.' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆ ఫాస్టాగ్‌లు ఇక బ్లాక్‌లిస్ట్‌లోకి..!




**దిల్లీ(జర్నలిస్ట్ ఫైల్):** టోల్‌గేట్ల వద్ద సులభతర ప్రయాణం కోసం కొత్త టోల్‌పాస్ విధానాలను తీసుకొస్తోన్న కేంద్రం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'లూజ్ ఫాస్టాగ్'ల విషయంలో కఠిన చర్యలకు ఉపక్రమించింది. అలాంటి ఫాస్టాగ్ యూజర్లను ఇకపై బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చనుంది. ఈ మేరకు జాతీయ రహదారుల సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది.

సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్ లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాలి. అప్పుడు టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ, కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే 'లూజ్ ఫాస్టాగ్'గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. అంతేగాక, కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది.

అందుకే, వీటి కట్టడికి చర్యలు చేపట్టినట్లు జాతీయ రహదారుల సంస్థ తెలిపింది. లూజ్ ఫాస్టాగ్‌లను గుర్తించినప్పుడు సంబంధిత టోల్ కలెక్టింగ్ ఏజెన్సీలు వెంటనే దాన్ని రిపోర్ట్ చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ ఆదేశించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఈమెయిల్–ఐడీని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. ఆ రిపోర్ట్‌లను పరిశీలించిన తర్వాత.. సదరు ఫాస్టాగ్ యూజర్లను బ్లాక్‌లిస్ట్ జాబితాలో చేరుస్తామని స్పష్టం చేసింది.

ఇటీవల జాతీయ రహదారులు(ఎన్‌హెచ్), జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే(ఎన్‌ఈ)లపై వార్షిక ఫాస్టాగ్ టోల్‌పాస్ విధానాన్ని కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ. 3వేలతో ఫాస్టాగ్ టోల్‌పాస్ తీసుకునే కార్లు, జీపులు, వ్యాన్ల యజమానులు ఏడాదిపాటుగానీ, 200 ట్రిప్పుల వరకుగానీ జాతీయ రహదారులపై ప్రయాణించవచ్చని తెలిపింది. కొత్త విధానం వ్యక్తిగత కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే వర్తించనుంది. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది

## మద్యం కుంభకోణం కేసులో కోర్టు కీలక ఆదేశాలు!



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న అధికారికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. జప్తు చేయనున్న వాటిలో, గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ. 8 కోట్ల నగదు కూడా ఉంది. అలాగే డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.

## జీఎస్టీ వసూళ్లలో.. ఏపీ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)




డేటా అనలటిక్స్ లాంటి సాంకేతికతను వినియోగించి ఎగవేతలను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమర్ధవంతమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని సీఎం సూచించారు. అది ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఉపకరించాలని సీఎం అన్నారు. దీనికోసం జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర– రాష్ట్రాల అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలన్నారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. వస్తున్న పన్ను వసూళ్ల సమాచారాన్ని డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం లాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఏపీలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**డేటా లేక్ ద్వారా సమాచారం పంచుకుంటాం :** ప్రతీ వ్యవస్థా సమర్ధవంతంగా పని చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడులను ఆకర్షించటంలో ఏపీ దేశంలో 4 స్థానంలో ఉందని... అన్ని రంగాల్లోనూ ఏపీ బెస్ట్ గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ను అభివృద్ధి చేసినందు వల్లే తెలంగాణా రాష్ట్రానికి 75 శాతం మేర ఆదాయాన్ని తెచ్చిపెడుతోందని ఏపీలోని విశాఖ, విజయవాడ, తిరుపతి లాంటి నగరాలు కూడా అదే స్థాయికి చేరుస్తామని అన్నారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరక్కుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమాచారాన్ని ఒకచోటకు చేర్చి డేటా లేక్ ను రూపొందిస్తుందని ఈ సమాచారాన్ని కేంద్ర జీఎస్టీ అధికారులకూ అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన వనరులు సమృద్ధిగా ఉంటే ప్రతీ చిన్న అంశానికీ కేంద్రం వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. సీఐఐ లాంటి సంస్థలతో కలిసి పన్ను ఎగవేతల్లేకుండా అవగాహన కల్పించాలని... అప్పటికీ అదుపులోకి రాకపోతే కఠినంగా వ్యవహరించాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదు అయ్యిందని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు కానున్న జీఎస్టీ ట్రిబ్యునల్స్ ద్వారా పన్ను వివాదాలు పరిష్కారం అవుతాయని అధికారులు తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమిని కేటాయించాలని కేంద్ర అధికారులు ముఖ్యమంత్రికి విన్నవించారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే జూలకంటి



**కారంపూడి(జర్నలిస్ట్ ఫైల్):** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాచర్ల శాసనసభ్యుల జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కారంపూడి మండలంలోని గాదేవారిపల్లె గ్రామంలో శుక్రవారం "సూపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి " కార్యక్రమాన్ని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ తదితర సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**కందుకూరు(జర్నలిస్ట్ ఫైల్):** చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో శుక్రవారం ఓగూరులోని ఆది ఆంధ్ర కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు,వాటర్ బాటిల్స్,నోటు పుస్తకములు,బోధనా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఈ ఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు రవ్వా శ్రీనివాసులు,ఇన్నమూరి శ్రీనివాసులు, కొత్త నరేంద్ర కుమార్, మనోహర్, నూక తోటి మాలిరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎస్కే ఆషా, సి ఆర్ పి కె.శ్రీను,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ ఎన్ సి సి క్యాడెట్స్‌ను అభినందించిన సుబేదార్



**కందుకూరు(జర్నలిస్ట్ ఫైల్):** పట్టణంలోని శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ లో 1878 ఎన్ సి సి 34బి ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఫిబ్రవరి లో ఒంగోలు వారు నిర్వహించిన బి సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ లో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ ఎన్ సి సి క్యాడెట్స్ 32 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన మాస్ డ్రిల్ ,రైఫిల్ డీల్, మాస్ రీడింగ్, మొదలగు పరీక్షలలో అత్యున్నతమైన ప్రదర్శన కనపరిచి100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమంలో హవల్దార్ సుధీర్ కుమార్, హబల్దర్ గోపాలకృష్ణ బి సర్టిఫికెట్స్ ను ఇస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ ఉన్న భాస్కర రావు మాట్లాడుతూ కళాశాల ఎన్ సి సి క్యాడెట్స్ మంచి క్రమశిక్షణతో ఉన్నత విలువలతో శ్రీ వివేకా కళాశాల కీర్తి ప్రతిష్టలను మరింత పెంచే విధంగా ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ అబ్బురి వెంకటేశ్వర్లు, బి శ్రీనివాసులు, ఎన్ సి సి ఆఫీసర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హౌస్ ఇనాగరేషన్



**కందుకూరు(జర్నలిస్ట్ ఫైల్):** పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం హౌస్ ఇనాగరేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇంగ్లీష్ ప్రావీణ్యత కలిగిన ఉపాధ్యాయులను హౌస్ మాస్టర్స్ గా నియమించి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ప్రతిభను పెంచే విధంగా విద్యార్థులను నాలుగు హౌస్ లుగా విభజించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసించే ఇంగ్లీషు భాషలోని ప్రతిభను విద్యార్థులు సాధించాలని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి. బాలభాస్కర రావు మాట్లాడుతూ హౌస్ సిస్టం, కాయిన్ సిస్టం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఇంగ్లీషు అనర్గళంగా మాట్లాడుతున్నారన్నారు. ఈ విధానం వలన విద్యార్థులకి క్రమశిక్షణ కూడా మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,కాలేజ్ డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విపిఎస్ లో ఘనంగా పేరెంట్ టీచర్ మీటింగ్



**విజయవాడ, జూలై 11(జర్నలిస్ట్‌ఫైల్):**

మొఘల్రాజపురం లోని వీరమాచినేని పద్దయ్య సిద్దార్ధ పబ్లిక్ స్కూల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 "తల్లికి వందనం" కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా సైకియాట్రిస్ట్ డా. విశాల్ ఇండ్ల పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించేలా తమ ప్రయాణంలోని ప్రేరణాత్మక అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థిని డా. చలసాని అనూష ప్రసంగిస్తూ విద్యార్థులు మత్తుపదార్థాల వంటి అనవసర విషయాల నుండి దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. డా. ఎస్ వి. రమణి మాట్లాడుతూ నేటి సమాజములో పిల్లల నడవడిక ఎలా ఉంటే, చదువులో ముందంజలో ఉంటారో తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థి, జేఈఈ అడ్వాన్స్ టాపర్ విశాల్ కుమార్, నీట్ టాపర్ అగస్త్య ఇండ్ల విద్యార్థులతోఅనుభవాలను పంచుకున్నారు. తల్లిదండ్రులకు ఆటలు పోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ రోజ్ మేరీ, ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో గురువు స్థానం విశిష్టమైనది

### శారద డిగ్రీ కళాశాలలో ఘనంగా గురుపూజ మహోత్సవం వేడుకలు



**విజయవాడ, జూలై 11(జర్నలిస్ట్‌ఫైల్):**

సమాజంలో గురువు స్థానం విశిష్టమైనదని, మనం ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా విద్య నేర్పిన గురువును మరువకూడదని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ అన్నారు. గాంధీనగర్‌లోని శారద డిగ్రీ కళాశాల నందు గురు పూజా మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ గణిత పండితులు, విశ్రాంత గణిత శాఖ అధ్యక్షుడు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆత్మూరి మల్లికార్జున శర్మకు ఘన సత్కారం, గురు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కుందా రామనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులను ఉన్నత మార్గంలో నిలిపేందుకు గురువు ఎంతో కృషి చేస్తారని అన్నారు. ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి వెళ్ళిన తరువాత విద్యా బుద్ధులు నేర్పిన గురువును, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువకూడదని హితవు పలికారు. సత్కార గ్రహీత ,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ ఆత్మూరి మల్లికార్జున శర్మ మాట్లాడుతూ, గురు పూర్ణిమ సందర్భంగా తనకు సత్కారం చేసిన శారద కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. గురు –శిష్యుల సంబంధం ఎంతో ఉన్నతమైందన్నారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగడం తమకు ఎంతో ఆనందదాయకమన్నారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు సామాజిక బాధ్యతగా సమాజంలో ఎంతో మంది చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికి సహకారం అందించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర శర్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, పలువురు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో మార్పుతో సమాజ మార్పు

### పశ్చిమ ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాలలో మెగా తల్లీ దండ్రుల సమావేశంలో టీడీపీ కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి ఫణి



**ఇబ్రహీంపట్నం, జూలై, 11(జర్నలిస్ట్‌ఫైల్):**

విద్యా వ్యవస్థలో మార్పు తీసుకొస్తే సమాజంలో మార్పు సులభంగా తీసుకు రాగలమనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందనీ టీడీపీ కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి ఫణి పేర్కొన్నారు. గురువారం మెగా తల్లిదండ్రుల సమావేశం పశ్చిమ ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి నివేదిక చదివి వినిపించారు. తల్లిదండ్రులకు పిల్లల చదువు గురించి ఉపాధ్యాయులు వివరించారు. పిల్లల ప్రోగ్రస్ రిపోర్ట్ , వారిలో ఉన్న టాలెంట్, పిల్లల్లో ఉన్న లోపాలను వారి తల్లిదండ్రులకు వివరించారు. రావి పణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు విద్యావ్యవస్థలో మెరుగైన విధానాలను తీసుకువస్తుందని తెలిపారు. ఉచితంగా యూనిఫాం, పుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. రావి ఫణి ఆర్థిక సాయంతో పాఠశాలలో తల్లీ దండ్రులకు భోజన ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో తల్లీ దండ్రులతో ప్రతిజ్ఞ చేపించారు. ఆటల పోటీల్లో గెలిచిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద జల్లి కాంతారావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరాలజికల్ ఎక్సలెన్స్‌లో కీలక మైలురాయిగా సుజికాన్-2025







- విజయవాడ ప్రశాంత్ హాస్పిటల్ కేంద్రంగా, మంగళగిరి సీకే కన్వెన్షన్ లో ఈ నెల 11 నుంచి 13 వరకు ప్రతిష్టాత్మక కార్యక్రమం
- ఎండోస్కోపీ నుండి పూర్తి స్థాయి రోబోటిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్సల వరకు యూరాలజీలో వివిధ విభాగాలపై అధ్యయనం
- విజ్ఞాన కార్యక్రమాలతో పాటు, లెగసీ టన్నెల్, పుణ్యక్షేత దర్శనం, ఎకో పార్క్ ట్రెక్, బీపీహెచ్ అవేర్‌నెస్ వాకథాన్, ఉత్సాహభరితమైన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

**విజయవాడ, జూలై 11(జర్నలిస్ట్‌ఫైల్):**

యూరాలజికల్ ఎక్సలెన్స్‌లో ఓ మైలురాయిగా నిలిచిపోయే సుజికాన్–2025 నిర్వహణకు నగరం వేదిక కానుంది. ఈ నెల 11 నుండి 13 వరకు మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో 36వ సదరన్ యూరాలజిస్ట్స్ అసోసియేషన్ వార్షిక సదస్సు (సుజికాన్–2025) జరగనుంది. ప్రశాంత్ హాస్పిటల్ కేంద్రంగా, విజయవాడ అసోసియేషన్ ఆఫ్ జెనైటో యూరినరీ సర్జన్స్ నిర్వహించే ఈ కార్యక్రమం ఏఎస్యు చరిత్రలో అతిపెద్ద జోనల్ యూరాలజీ సమావేశం కానుంది. సుజికాన్–2025 వివరాలను తెలియజే సేందుకు ఎంజీరోడ్డులోని ప్రశాంత్ హాస్పిటల్లో గురువారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుజికాన్–2025 నిర్వాహక బృందం సభ్యులు పలు కీలక అంశాలను వెల్లడించారు. "దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 1000 మంది యూరాలజిస్టులు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారు. తాజా ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ 75 ట్రేడ్ స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. ప్రధాన యూరాలజికల్ సబ్ స్పెషాలిటీల్లో 50కి పైగా శాస్త్రీయ సెషన్‌ల నిర్వహించబడతాయి. మాస్టర్ క్లాస్‌లు, ఆచరణాత్మక అభ్యాసంతో సహా 8 కేంద్రీకృత ఉప స్పెషాలిటీ సమావేశాలు జరుగుతాయి. సాంస్కృతిక ప్రదర్శనలు, క్యూరేటెడ్ కుటుంబ అనుభవాలు కొనసాగుతాయి." అని వివరించారు. సుజికాన్–2025 ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ధీరజ్ కాసరనేని మాట్లాడుతూ, "ఈ సదస్సును నిర్వహించడం నాకు చాలా వ్యక్తిగతమైనది. నా తండ్రి 2004లో ఇదే సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పుడు, రెండు దశాబ్దాల తరువాత, ఇప్పుడు పూర్తి స్థాయి రోబోటిక్ సర్జరీ, లేజర్ టెక్నాలజీ, అధునాతన యూరాలజికల్ కేర్‌ను అందించే నగరంలో ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం గౌరవంగా ఉంది." అని పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సి.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, సమిష్టి కృషి, సమన్వయంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అన్ని వనరులు, సహాయక యంత్రాంగం సిద్ధంగా ఉందని కోశాధికారి డాక్టర్ జి. అజయ్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి నిపుణులు, ప్రపంచ స్థాయి శస్త్రచికిత్సల సమగ్ర వివరాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని సైంటిఫిక్ కమిటీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ పి. శ్రీమన్నారాయణ తెలియజేశారు.

సుజికాన్–2025ను నిర్వహించడం వాగస్‌కు గర్వకారణమని సోగస్ ఏపీ, తెలంగాణ కార్యదర్శి డాక్టర్ జి. శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఆధునిక విజ్ఞానాన్ని విద్యా ఆత్మీయ ఆతిథ్యంతో మిళితం చేసే సమావేశాన్ని అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. వాగస్ అధ్యక్షుడు డాక్టర్ జి. రవిశంకర్ మాట్లాడుతూ, నగరంలో సుజికాన్–2025ను నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసిన నిర్వాహక బృందానికి అయిన అభినందనలు తెలియజేశారు. ప్రశాంత్ హాస్పిటల్ చైర్మన్, సుజికాన్–2025కు ఆతిథ్యమిస్తోన్న డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ కాసరనేని మాట్లాడుతూ, ఎండోస్కోపీ నుండి పూర్తి స్థాయి రోబోటిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్సల వరకు యూరాలజీలో విజయవాడ ప్రయాణం అద్భుతంగా సాగుతోందని అన్నారు. ఈ ఘనతలను ఈ సుజికాన్–2025 ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. 1986లో నగరంలో నిర్వహించిన యుసికాన్ సదస్సుకు అధ్యక్షత వహించిన డాక్టర్ సి. నాగేశ్వరరావు సుజికాన్–2025కు చీఫ్ ప్యాట్రన్‌గా కీలక భూమిక పోషిస్తున్నా రు. విజ్ఞాన కార్యక్రమాలతో పాటు, సుజికాన్–2025లో లెగసీ టన్నెల్, పుణ్యక్షేత దర్శనం, ఎకో పార్క్ ట్రెక్, బీపీహెచ్ అవేర్‌నెస్ వాకథాన్, ఉత్సాహభరితమైన క్రికెట్ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారు. అభ్యాసం, వారసత్వం, వేడుకల పరిపూర్ణ సమ్మేళనాన్ని ఈ సదస్సు ప్రతిబింబిస్తుంది. ఈ సదస్సు ఈ నెల 11న ప్రారంభమై వారాంతం వరకు కొనసాగుతుందని నిర్వాహక బృందం తెలియజేసింది.

# సాయినాధుని అనుగ్రహం రాష్ట్రంపై ఉండాలి





### మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ, జూలై 11(జర్నలిస్ట్‌ఫైల్):**

రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా సాయినాధుని అనుగ్రహం ఉండాలని మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా బీసెంట్ రోడ్ లోని మందిరంలో గురువారం మందిర వ్యవస్థాపక అధ్యక్షులు దూళిపూడి వల్లభరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విధ్వంసానికి గురైన రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పయనించేందుకు పాలకుల సమర్థతతో పాటు దేవుని అనుగ్రహం కూడా తోడైతే మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గురువులను గౌరవించుకునే సంప్రదాయం యువతరానికి తెలియజేయాలన్నారు. గురువు లేకుండా జీవితంలో ఎటువంటి అభివృద్ధి ఉండదన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, మందిర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, వెన్నా రవి కృష్ణారెడ్డి, కార్యదర్శి చేపూరి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శులు యాదా శ్రీనివాసరావు, గోసాల శశిధర్, కోశాధికారి చేపూరి శ్రీకృష్ణ తదితరులతో సహాపలువురు ధార్మికవేత్తలు పాల్గొన్న పూజా కార్యక్రమం అనంతరం2000మందికిపైగా భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.

# టాటా హిటాచీ 'షిన్‌రాయి ప్రైమ్ సీఈవీ 5' ఆవిష్కరణ

**రాజమండ్రి, జూలై 11(జర్నలిస్ట్‌ఫైల్):**

భారత నిర్మాణ పరికరాల పరిశ్రమలో ప్రముఖంగా ఉన్న టాటా హిటాచీ తాజాగా నూతన తరహా బ్యాక్హో లోడర్ 'షిన్‌రాయి ప్రైమ్ సీఈవీ 5'ను రాజమండ్రిలోని హోటల్ మంజీర సరోవర్ ప్రీమియర్లో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా టాటా హిటాచీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) సిద్ధార్థ్ చతుర్వేది మాట్లాడుతూ ఈ యంత్రాన్ని వినియోగదారుల పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని తయారు చేశామ న్నారు. టాటా హిటాచీ నూతన ఆవిష్కరణలతో పాటు వినియోగదారుల కేంద్రీత దృష్టి కోణానికి ఇది నిదర్శనమన్నారు. ఆధునిక టెలీమాటిక్స్ సాంకేతికతతో ఈ బ్యాక్హో లోడర్ అధిక ఉత్పాదకత, తక్కువ నిర్వహణ ఖర్చులు, స్మార్ట్ యంత్ర నిర్వహణను అందిస్తుందన్నారు. షిన్‌రాయి ప్రైమ్ ఇది ఒక ఉత్పత్తి మాత్రమే కాదని, ఇది నమ్మకం, విలువలకు నిదర్శనమన్నారు.

షిన్‌రాయి ప్రైమ్ సీఈవీ 5లో ఎంతో శక్తివంతమైన జపనీస్ ఇంజన్ కలదన్నారు. అద్భుతమైన హైడ్రాలిక్ సిస్టమ్, లోతుగా తవ్వడం కోసం, ఎక్కువ దూరం చేరుకోవడం కోసం పొడవైన 2.47 మీటర్ల బ్యాక్హో బూమ్, ఇన్‌సైట్ టెలీమాటిక్స్ సదుపాయం, ఆపరేటర్ల భద్రత కోసం ఆర్‌ఓపీఎస్, ఎఫ్‌ఓపీఎస్ క్యాబిన్, బురద ప్రాంతాల్లో పని చేసేందుకు వీలుగా ప్యారలల్ లోగ్రామ్ డబుల్ సిలిండర్ లోడర్ ఆర్మ్ డిజైన్ ఉన్నాయన్నారు. అత్యుత్తమ ఇంధన సామర్థ్యాన్ని, తక్కువ ఆర్పీఎం వద్ద అధిక టార్క్‌ను అందిస్తుం దన్నారు. ఇది నిబంధనలకు అనుగుణంగా తక్కువ ఉద్గారాలతో పని చేస్తుందన్నారు. ఈ యంత్రం అధిక నాణ్యత గల స్టీల్‌తో, రోబోటిక్ వెల్డింగ్ సాంకేతికతతో తయారు చేయబడిందన్నారు. కఠినమైన పరిస్థితులకు




కూడా అనువుగా ఉంటుం దన్నారు. వినియో గదారులకు టాటా హిటాచీ జెన్యూన్ స్పేర్ పార్ట్స్, గోదాములు, క్షేత్ర పరీక్ష వాహనాల ద్వారా వేగవం తమైన ఆఫ్టర్ సేల్స్ సేవలు కలవన్నారు. వినియోగదారులు తమ వ్యాపారంలో ముందుండేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. దీనిని వివిధ రంగాల కోసం ప్రత్యేకంగా రూపొందించామన్నారు. నిర్మాణం, క్వారీల పని, వ్యవసాయం, ట్రెంచింగ్ వంటి అనేక అవసరాల కోసం ఉపయోగించవచ్చున్నారు. దీర్ఘకాలిక మెంటెనెన్స్, తక్కువ ఆపరేటింగ్ ఖర్చులతో ప్రత్యేకంగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఖాతాదారులు, టాటా హిటాచీ సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులు, అధికారిక డీలర్ భాగస్వామి శ్రీ ధనలక్ష్మి ఆటోఏజెన్సీస్ ప్రైవేట్‌లిమిటెడ్ సభ్యులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై కమిషనర్ దృష్టి



○ డ్రోన్‌తో రిజర్వాయర్ల పరిశీలన - అధికారులకు కమిషనర్ పులి శ్రీనివాసులు కఠిన ఆదేశాలు

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** నగరంలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో అధికారులు అప్రమత్తంగా, బాధ్యతతో వ్యవహరించాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం స్తంబాలగరువు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్లను డ్రోన్ సాయంతో పరిశీలించిన అనంతరం ఆయా శాఖల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ%ౌ% ప్రతి రిజర్వాయర్‌ను కాలక్రమంలో శుభ్రం చేయాలని, ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్‌ను తప్పనిసరిగా సేకరించాలని పేర్కొన్నారు. కలుషిత నీటి సరఫరా జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. పైపులైన్లలో లీకులుండకూడదని, వాటిని తక్షణమే మరమ్మతు చేయాలన్నారు. రిజర్వాయర్ల శుభ్రతకు సంబంధించిన వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. పచ్చదనం పెంపు కోసం రిజర్వాయర్ల పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. అంతేకాక, కమిషనర్ పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రైన్లు మధ్యాహ్నం సమయంలో శుభ్రం చేయడం లేదన్న ప్రజల ఫిర్యాదులపై స్పందించిన ఆయన, ఇన్స్పెక్టర్లు, సానిటరీ సూపర్వైజర్లు మధ్యాహ్న వేళల్లో కార్మికుల పనితీరుపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ ఉండకూడదని, ఇంటింటికీ శాతం శుద్ధిగా చెత్త సేకరణ జరగాలని స్పష్టం చేశారు. కమర్షియల్ సంస్థలు రోడ్లపై వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, ముందు హెచ్చరిక నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య శాఖ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై ర్యాలీ



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్):** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారిమఠంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణ మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం. తల్లి కావడానికి సరైన వయస్సు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే అను నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సంపత్ కుమార్ తో పాటు సిహెచ్ఓ సాంబశివరెడ్డి హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్ సిహెచ్ ఓలు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు హెల్త్ అసిస్టెంట్లు ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్):** రేకులకుంట గ్రామంలో కానాల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు బ్రహ్మంగారిమఠం మండలం రేకులకుంట పంచాయతీ బూతు నెంబర్ 231 డి అగ్రహారం ఎస్సీ కాలనీ నందు శుక్రవారం ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న బ్రహ్మంగారిమఠం టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు కొరిగం భాస్కర్ కొరిగంనాగయ్య కొరిగంబాలస్వామి కొరిగంమైకల్ కొరిగంసుబ్బయ్య నాగిపోగురాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పసుపు రైతులు రోడ్డెక్కే పరిస్థితి లేకుండా ఆదుకోండి



**తెనాలి ,(జర్నలిస్ట్ ఫైల్)** దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో అగ్నికి ఆహుతైన పసుపుకు,సంబందించిన రైతులకు కూటమి ప్రభుత్వం ఇస్తానన్న ఇన్సూరెన్స్ నగదు క్వింటాకు 7000 వంతున తక్షణమే అందజేయాలని రైతులు మరల రోడ్డు ఎక్కే పరిస్థితి తీసుకురావద్దని ఏపీ పసుపు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ ద్వారా పసుపు పంట దగ్ధమైన,రైతులకు గత సంవత్సరం ఫిబ్రవరిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం క్వింటాకు 7000 వంతున చెల్లించాలంటూ ఏపీ రైతు సంఘం నాయకులతో పసుపు రైతులు సబ్ కలెక్టర్ సంజన సింహ కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. అనంతరం ఏపీ పసుపురైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములక శివ సాంబి రెడ్డి మీడియా తొ మాట్లాడుతూ పసుపు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు, జాప్యం లేకుండా ఒప్పందం మేరకు చెల్లించాలని అన్నారు. సత్తెనపల్లి నుండి వచ్చిన పసుపురైతు లంకిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతు ఆనాడు ప్రతిపక్షనేతగా ఉన్న, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు ఎటువంటి ప్రయోజనం కోరుకున్నారో గమనించాలని అన్నారు. ఒప్పందం ప్రకారం రైతులందరికి వాయిదాలు వేయకుండా పరిహారం చెల్లించాలని కోరారు. పసుపు రైతుసంఘం నాయకులు జొన్నలగడ్డ వెంకటరామయ్య మాట్లాడుతు ప్రభుత్వం పసుపు రైతులకు క్వింటాల్ కు, 7వేలు వంతున్న ఇస్తామని, మంత్రులు ఉన్నతాధికారుల సమక్షంలొ చేసుకున్న ఒప్పదం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె శ్రీహరి బసవయ్య,చందు సత్యనారాయణ, గోవిందరెడ్డి,ఎర్ర వెంకటేశ్వర్లు,గొల్లపల్లి వెంకట సుబ్బారావు, శివారెడ్డి,చందు సత్యనారాయణ,నాదెళ్ల చంద్రశేఖర్, పోతరాజు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్ ఏర్పాటుకు కృషిచేస్తా : మంత్రి నాదెండ్ల



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** పట్టణంలొ ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక మారీస్ పేట లోని నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో సుందరీకరించిన మున్సిపల్ ముస్లిం ఎలిమెంటరీ స్కూల్ ను శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ తెనాలిలో ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సుమారు 70 వేల రూపాయల సొంత నిధులతో ఉర్దూ పాఠశాలను సుందరీకరించిన పాఠశాల ఉపాధ్యాయురాలు భట్టిప్రోలు మాధవి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన పాఠశాలల్లో కూడా డోనర్ల సహకారంతో సుందరీకరించాలని సూచించారు. ఈ ఉర్దూ పాఠశాలను మోడల్ స్కూల్ గా ప్రతి ఒక్కరూ అందంగా తీర్చిదిద్దాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఉర్దూ పాఠశాల అదనపు గదులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందుతున్న,పుస్తకాలు, బూట్లు, బ్యాగు, బెల్టు, యూనిఫామ్, అమ్మకు వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం గురించి వివరాలు తెలుసుకున్నారు. తొలుత మంత్రి మనోహర్ కు, ఎన్సిసి విద్యార్థులు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సయ్యద్ కాలేదా నసీం, ఎమ్ఇఒ జయంతి బాబు, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భట్టిప్రోలు మాధవి, చెంచురామానాయుడు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కరిముల్లా, ఎన్సిసి ఉపాధ్యాయులు వెంకట్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడు

- ○ ఒక్క ఫోన్ కాల్ చేస్తే స్పందిస్తా
- ○ సుపరిపాలన సువర్ణ అధ్యాయం
- ○ ప్రతి గడపలోనూ సంతోషం
- ○ అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం
- ○ మారుతీ నగర్ లో సుపరిపాలన- మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో సుపరిపాలన సువర్ణ అధ్యాయమని, నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడని గుర్తుంచుకోండని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన – మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలోని నాలుగో వార్డు మారుతి నగర్ ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధి సారథికి ఘన స్వాగతం పలికారు. తమ జీవితాల్లో వెలుగులు నింపేందుకు నడుంకట్టిన తమ నాయకుడును మనసారా ఆశీర్వదించారు. చెల్లీ.. మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ కు వచ్చారా ? ఎలా జరిగింది ? మీ బిడ్డల భవిష్యత్తుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బంగారు బాటలు వేస్తారని తెలిపారు. ఇక మీ పిల్లల గురించి చింతే లేదని, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దబోతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ లీడరని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల్లో ఉన్నతమైన ప్రగతి సాధిస్తున్నామని వెల్లడించారు. విద్యాపరంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషిచేస్తున్నామని, వైద్య రంగంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీజీహెచ్ రూపురేఖలు మార్చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా వైద్యానికి ఇక్కడికే వస్తున్నారని చెప్పారు. ప్రతి గడపలోనూ సంతోషం కనిపిస్తోందని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యాపరంగా ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అన్ని వార్డుల్లో రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి పనులు ప్రారంభించామని తెలిపారు. కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. వీటిని కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, రబ్బాని, హుస్సేన్, జాగర్లమూడి శ్రీనివాసరావు, అన్వర్, గుడిపల్లి వాణి, అచ్చుయ్ కిరణ్, నాగిరెడ్డి, శ్రీను నాయక్, అందే వెంకట్, ఆషా, సద్దాంహుస్సేన్, ఇర్షాద్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికలోటులో కూడా 80 శాతం హామీలు అమలు

○ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ లో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం హామీలను మొదటి ఏడాదిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం 34, 38వ డివిజన్ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేసిన హామీలను వివరిస్తూ, రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు వివరించి, వారి నుండి సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ రోజు గుంటూరు గుజ్జనగుండ్ల, ఫాతిమాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. అనేకమంది తల్లులు తమకి తల్లి వందనం ద్వారా ఇంటిలో ఉన్న పిల్లలందరికీ డబ్బులు అందాయని ఆనందం వ్యక్తం చేశారు. మరో వైపు యువత "రాష్ట్రానికి పరిశ్రమలు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అమరావతి నిర్మాణం పూర్తి చేసి తమ భవిష్యత్తుకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా కల్పిస్తారన్న నమ్మకం తమకు ఉన్నదన్నారు. స్థానిక డివిజన్ లో పేదలు తమకి ఇళ్లకు బి-ఫారం పట్టాలు కావాలని అడుగుతున్నారని, చర్చి కూడా అడుగుతున్నారని వీటన్నిటిని పరిశీలించి ప్రజలందరికీ న్యాయం చేసేలా చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, మల్లె ఈశ్వర రావు, తాళ్ళ వెంకటేశ్ యాదవ్, మానం పద్మ శ్రీ, మానం శ్రీనివాస్, షేక్ అన్వర్, పఠాన్ అస్మా, మన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):** మండల పరిధిలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు మండల విద్యా శాఖ కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల విద్యా శాఖ అధికారి కె ఎఫ్ కెన్నెడీ మాట్లాడుతూ మండల పరిదిలో 34 మంది ఉపాధ్యాయులు బదిలీ పై ఇతర ప్రాంతాలకు వెళ్లారన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మంచి మండలంలో పని చేసిన తృప్తి తమకు కలిగిందని అభిప్రాయాన్ని తెలిపారు. తాము బదిలీ అయిన తమను సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కల్పన,పలువురు ఉపాధ్యాయులు,విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో జాప్యం సహించం - గుంటూరు కమిషనర్ హెచ్చరిక

○ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష - క్షేత్ర స్థాయిలో పనులకు గడువు విధింపు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో టెండర్ ఆమోదం పొందిన అభివృద్ధి పనులు ఆశించిన రీతిలో ముందుకు సాగడంలేదని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కమిషనర్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ%ౌ% వర్క్ ఆర్డర్లు ఇచ్చినప్పటికీ, అభివృద్ధి పనులను స్థలాల వద్ద ప్రారంభించడంలో ఇంజినీరింగ్ శాఖ ఘోరంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ముఖ్యంగా ప్రాధాన్యత కలిగిన పనులకూడా ఆలస్యం కావడం తీవ్రంగా అసహ్యం కలిగించిందన్నారు. ఇకపై పనుల్లో జాప్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు మౌలిక వసతులు సమకూర్చే అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమినిటి కార్యదర్శులకు జాబ్ చార్ట్, స్థలంలో పనుల పర్యవేక్షణకు తగిన శిక్షణ కల్పించాలని ఎస్‌ఈను ఆదేశించారు. ఇకపై అభివృద్ధి పనుల పురోగతిని ప్రతి వారం సమీక్షించనున్నట్లు తెలిపారు. పూడికతీత పనులపై ప్రత్యేకంగా సమీక్ష జరిపిన కమిషనర్%ౌ% మేజర్, మీడియం డ్రైన్లలో నూరు శాతం పూడికతీత పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పూడికతీతకు ముందు అక్రమ నిర్మాణాలను తొలగించడం తప్పనిసరి అని వివరించారు. కోర్టు కేసుల్లో స్పందన తక్షణమే ఉండాలని, కౌంటర్లు సమయానికి దాఖలు చేయడంతో పాటు ప్యారా వైజ్ రిమార్కులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అధిక ప్రాధాన్యత కలిగిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఈలుకు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా వ్యవహరించాలని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ చిహెచ్. శ్రీనివాస్, ఈఈ కోటేశ్వరరావు, ఏడిహెచ్ శాంతి, మేనేజర్ బాలాజీ బాష, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో "మీ కోసం మేము" కార్యక్రమం



**పేషెంట్-డాక్టర్ ఇంటరాక్షన్, అవగాహనపై ప్రత్యేక శ్రధ**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం "మీ కోసం మేము" కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వి. రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేషెంట్–డాక్టర్ ఇంటరాక్షన్‌తో పాటు ప్రజలకు అవసరమైన ఆరోగ్య అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా సివిల్ సర్జన్ స్పెషలిస్ట్, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బీవీ. రావు మాట్లాడుతూ ఇటీవల గడ్డి మందు సేవించడం, పాము కాటు ఘటనలతో ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య పెరిగిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, చికిత్స ఎలా పొందాలో ప్రజలకు వివరించారు. సరైన సమయంలో సరైన వైద్యం ఎంత ముఖ్యమో వివరించారు. ఇదే కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వి. రమణ మాట్లాడుతూ ఆసుపత్రిలో నూతనంగా అమలవుతున్న భద్రతా విధానాల ప్రకారం రోగి బంధువులు తప్పనిసరిగా అటెండర్ పాస్ తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బంధువులు ఆసుపత్రిలో ఉండాలని సూచించారు. ఆసుపత్రి నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఆ నియమాలను పాటించాలని వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమ సందర్భంగా జాగృతి సేవ సంస్థ తరఫున నాగరాజకుమారి గారు రోగులకు ఉచిత బియ్యం పంపిణీ చేశారు.

## సోమిరెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ గా ఎల్లటూరు నియామకం



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్):** సోమిరెడ్డి పల్లి పిఎసిఎస్ చైర్మన్ గా గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుఎల్లటూరు సాంబశివారెడ్డి నియామకం పట్ల సోమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సేవ చేసేందుకు సొసైటీ చైర్మన్ నియామకానికి పూర్తిగా సంపూర్ణంగా సహకరించిన గౌరవ శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపీ రవీంద్ర గారికి మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ప్రతినిత్యం రైతుల మధ్య ఉంటూ రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర మఠంలో ప్రత్యేక పూజలు



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం నందు భక్తులు శిష్యుల మధ్య పూర్వపు మఠాధిపతులు 6వతరం మరియు 10వ పీఠాధిపతులు శ్రీనివాస స్వాములవారి సమాధికి ప్రత్యేక విశేష అభిషేకాలు, మహానైవేద్య మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పూర్వపు మఠాధిపతులు 7 వ తరం 11 వ పీఠాధిపతులు పూజ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వాములవారు శ్రీ వీరభద్ర స్వాములవారు శ్రీ వీరంభట్లయ్య స్వాములవారు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



○ జీబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించటం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని ఓల్డ్ క్లబ్ రోడ్ లో జేబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే నసీర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పేద ప్రజలకు వైద్య సేవలను సత్వరంగా, నాణ్యంగా అందిస్తున్నామని తెలిపారు. గుంటూరు వంటి నగరాలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు కావడం మంచి పరిణామమని చెప్పారు.
అధునాతన, సాంకేతిక పరమైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గతంలో ఏదైనా పెద్ద అనారోగ్య సమస్య వస్తే విజయవాడ హైదరాబాద్ వంటి నగరాలకు పరుగులు తీసే వారని, ఇప్పుడు మల్టీ స్పెషాలిటీ వైద్యం గుంటూరులోకి అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇలాంటి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్న జేబీఆర్ యాజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**○ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ,.డీసీసీబీ చైర్మన్ మక్కెన. వార్డు నాయకులు**

**వినుకొండ(జర్నలిస్ట్ ఫైల్)** పట్టణంలోని 9వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచారం నిర్వహించడానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు వార్డు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చేసిన ఎన్ఆర్ఈజీఎస్ కింద 2014–19 మధ్య జరిగిన పనులకు రూ. 250 కోట్ల బిల్లులను వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పనులను బిల్లులు రాకుండా క్లోజ్ చేయడం వారి దుర్మార్గాలకు 3.5 లక్షల మంది చిన్న కాంట్రాక్టర్లపై కక్షగట్టి బిల్లులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పనులకు బిల్లులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ, కేంద్రం సహకారంతోనే అది సాధ్యమైందన్నారు. ఇవేగాక వైసీపీ హయాంలో బీసీలు, దళితులు, మైనార్టీలపై దారుణమైన రీతిలో దాడులు జరిగాయని, వైకాపా నేతలు నాడు చూపించిన రప్పారప్పా రాజకీయానికే ప్రజలు వారిని 151 నుంచి 11కి పడగొట్టారని చురకలు వేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు ఇస్తున్న ఆశీస్సులతో ఎన్డీఏ పాలన మరో 30–40 ఏళ్లు కొనసాగుతుందని, స్వర్ణాంధ్ర లక్ష్యంగా తాము ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 16,437 ఉపాధ్యాయ పోస్టులకు పరీక్షలు నిర్వహించామని, త్వరలో నియామకాలు పూర్తవుతాయని తెలిపారు.

## అయ్యో బ్రహ్మయ్య ..ఈ అన్యాయం చూడయ్య




**○ బ్ర.మఠం లోని బెల్ట్ షాప్ దుకాణా దారులకు దన్నుగా నిలుస్తున్న ఎక్సైజ్ శాఖ...??!**

**○ త్రాగినోడికి తాగినంత**

బ్రహ్మంగారిమఠం(కడప జిల్లా),జర్నలిస్ట్ ఫైల్ :పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో మద్యం బెల్ట్ షాపులు హద్దు అదుపే లేకుండా పోవడమే కాకుండా,వారికి ఎక్సైజ్ అధికారులు దన్నుగా నిలుస్తున్నారనడంలో పై చిత్రాలే సాక్ష్యం..?!ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో బెల్టు షాపులు అమ్మకూడదని ప్రభుత్వ నుంచి నిబంధన ఉన్నప్పటికీ అది అమలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులే"కంచె నేను మేసినట్లు" బెల్టు షాపు యజమానులతో లాలూచీ పడి నెల నెల మామూళ్ల మత్తులో పడి చివరికి ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలను కూడా అమలు చేయలేని దుస్థితిలో ఎక్సైజ్ శాఖ ఉందంటే ఇక ఆ శాఖ ఎందుకని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు..?! మరి ఇలాంటి అధికారులను ఏమి చేయాలనో ఉన్నతాధికారులు లేక ప్రభుత్వాలు నడిపే నాయకులు ఆలోచించాల్సిన విషయం. శుక్రవారం మైదుకూరు ఎక్సైజ్ అధికారులు బ్రహ్మంగారిమఠం విచ్చేసి బెల్ట్ షాపు యజమానులను ఊరి బయటికి పిలిపించి మాట్లాడడంలోని ఆంతర్యం ఏమిటో బ్రహ్మంగారిమఠం ప్రజలకు బాగా అవగతనం అవుతుంది..?! బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు బెల్టు షాపు యజమానులను ఊరి బయటికి పిలిపించి వారితో లాలూచీ మంతనాలు నడిపి వెళ్లడంపై స్థానికులు ఎక్సైజ్ అధికారులపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. బెల్టు షాపు యజమానులతో మాట్లాడే వాళ్లు ఇక్కడే మాట్లాడాలి కదా ఊరి బయటికి పిలిచి మాట్లాడడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పుణ్యక్షేత్రంలో స్థానికంగా ఉన్న బెల్టు షాపుల వారి వద్ద 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. పేరుకు మాత్రం ప్రభుత్వ%శీ% గొలుసు దుకాణాలు ఎక్కడన్నా పెడితే,దొరికిన మద్యాన్ని పరిశీలించి ఆ బ్రాందీ షాపు రిజిస్టర్ నే రద్దు చేస్తామని ఓ ప్రక్క చెబుతున్నా ఆ నిబంధనలు ఎక్కడే గాని అమలు కావడం లేదనటంలో సందేహం లేదేమో..?!ప్రధాన దుకాణాలు నుండి స్థానికంగా బెల్ట్ షాపులకు మద్యాన్ని తరలించి విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు గానీ ఏ ఇతర అధికారులు గానీ తమకేమీ పట్టనట్లు ఉండడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. అలాంటప్పుడు ఆ పెట్టేదేందో ఇక్కడే బ్రాందీ షాపును ఏర్పాటు చేస్తే బాగుంటుంది కదా..?! స్థానిక ప్రజలు అంటున్నారు. మరి దీనిపై జిల్లా కలెక్టర్ గానీ,స్థానిక ఎమ్మెల్యే గాని చర్యలు తీసుకొని పుణ్యక్షేత్రం యొక్క పవిత్రతను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్రహ్మంగారిమఠం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మఠం అధికారులు కూడా వీరి పై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

## చెరువులో శవమై కనిపించిన రౌడీషీటర్ భరత్



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** కండీషన్ బైయిల్ పై బయట ఉన్న రౌడీషీటర్ మాతంగి రత్నకుమార్ శుక్రవారం ఐతానగర్ నేలపాడు వెళ్ళే మార్గంలోఉన్న చెరులో శవమై కనిపించాడు.

చెరువుకు సమీపంలో నివశించే భరత్ చెరులో శవమై తేలడంతొ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. భరత్ తల్లి, సోదరుడు తమ ఆవేదన వ్యక్తం చేస్తు, కావాలనే ఎవరో చంపేసి, చెరువులో పడేసరనే ఆరోపణ చేశారు. భరత్ గజ ఈతగాడని ఇది ప్రమాదం కాదని రోధిస్తున్నారు. కాగా భరత్ చనిపోయిన విషయం తెలుసుకున్న టుటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చెరువు నుండి బయటకుతీయించి, పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వవైద్యశాల మార్చురీకీ తరలించారు. ఇదిలా ఉండగా గతసంవత్సరం నవంబర్ 18న, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లొ, భరత్ పై, ఫోక్సో కేసునమోదైన క్రమంలొ, అదేనెల 24వ, తేదీన పోలీసులు కోర్టులో, హాజరుపర్చారు. అనంతరం కండీషన్ బైల్ పై బయటకు వచ్చిన భరత్, ఆతర్వాత వాయిదాలకు కోర్టుకు హాజరు కాలేదు. దీంతో ఫోక్సో కేసువిషయమై కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఈవిషయమై భరత్ కోసం పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులను చూసిన భరత్ వారి నుండి తప్పించుకునేందుకు

చెరువులో దూకాడు. గతంలో కూడా ఇదే తరహాలో చెరువులో దూకి, ఒక రోజంతా చెరువులోనె ఉండి పోలీసులనుండి తప్పించుకున్నట్లు ఆప్రాంతంలో అనుకుంటున్నారు. చనిపోయిన భరత్ పైన వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 13,కేసులున్నట్లు సమాచారం.

# ప్రకృతి వ్యవసాయం మెరుగైన దిగుబడిని.. మాతృభూమి రక్షణను నిర్ధారిస్తుంది



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** గ్రామీణ భారతదేశాన్ని పరివర్తన చెందించే విషయానికి వస్తే, కేవలం పథకాలు మాత్రమే సరిపోవు. ఒక దార్శనికత, ఒక దిశ మరియు దీర్ఘకాలిక దృక్పథం అవసరం. ఈ దార్శనికత ఇప్పుడు భారతదేశ సహకార ఉద్యమం మరియు వ్యవసాయ సంస్కరణలలో స్పష్టంగా కనిపిస్తుంది. సహకార రంగంలో కొత్త శక్తి తరంగం ఊపందుకుంది. గ్రామీణ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మరియు స్వావలంబన గురించి చర్చించినప్పుడల్లా, సహకారం అనే భావన సహజంగానే గుర్తుకు వస్తుంది.

అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన 'సహకార్ సంవాద్' కార్యక్రమంలో, సహకార సంస్థలతో సంబంధం ఉన్న మహిళలు మరియు అట్టడుగు స్థాయి కార్మికులు తమ విజయాలను అద్భుతమైన విశ్వాసంతో పంచుకున్నారు, మార్పు యొక్క గాలులు కాగితంపై మాత్రమే కాకుండా, భూమిపై కూడా వేళ్ళూనుకుంటున్నాయని ప్రతిబింబించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ శ్రేయస్సుకు మార్గం మన గ్రామాల సమిష్టి బలంలో ఉందని నొక్కిచెప్పి అంకితమైన సహకార మంత్రిత్వ శాఖను సృష్టించినప్పుడు ఈ పరివర్తనకు బీజం పడింది. కానీ ఈ విత్తనాన్ని పెంపొందించిన ఘనత కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షాకే దక్కుతుంది – ఆయన సాంప్రదాయ విలువలలో పాతుకుపోయి, ఈ ఉద్యమాన్ని జాతీయ చర్చగా పెంచారు.

అంత్యోదయ (చివరి వ్యక్తి యొక్క ఉద్ధరణ) తత్వశాస్త్రం నుండి ప్రేరణ పొందిన షా, సహకార ఉద్యమంతో అనుబంధం కొత్తది కాదు. ఈ రంగంపై ఆయనకున్న లోతైన అవగాహన కారణంగా, ఆయన 2001లో బిజెపి సహకార సెల్ జాతీయ సమన్వయకర్తగా నియమితులయ్యారు.

సహకార సంస్థల పట్ల షా దృష్టి కేవలం రాజకీయపరమైనది కాదు, ఆచరణాత్మకమైనది మరియు లోతైన సానుభూతితో కూడుకున్నది. అహ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంకు మరియు మాధవపుర బ్యాంకు వంటి రెండు పనిచేయని సంస్థలను పునరుద్ధరించడం సాధారణ ఘనత కాదు. షా కేవలం మాటల మనిషి కాదని, పరిష్కారాల మనిషి అని ఇది నిరూపించింది. ఇప్పుడు, కేంద్ర సహకార మంత్రిగా, జాతీయ అభివృద్ధి ఎజెండాలో సహకార సంస్థలను కేంద్రంగా ఉంచిన చట్టాన్ని ఆయన పార్లమెంటులో త్వరగా ప్రవేశపెట్టారు.

ఈరోజు, సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, సహజ వ్యవసాయం, పాడి విప్లవం, మహిళా సాధికారత మరియు డిజిటల్ PACS (ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీలు) వంటి విభిన్న కార్యక్రమాలు సహకార చట్రంలో విలీనం చేయబడ్డాయి.

సహజ వ్యవసాయం గురించి అమిత్ షా మాట్లాడేటప్పుడు, అది పర్యావరణ ఆందోళనలకు మించి, భారతదేశ సాంస్కృతిక స్పృహతో ప్రతిధ్వనిస్తుంది. రసాయన వ్యవసాయం నేలను దెబ్బతీయడమే కాకుండా రైతు స్వావలంబనను కూడా దెబ్బతీసిందని ఆయన నమ్ముతున్నారు. రసాయనాల వాడకం వల్ల క్షీణించిన నేల సహజ పద్ధతుల ద్వారా పునరుద్ధరించబడినప్పుడు, రైతు మెరుగైన దిగుబడిని పొందడమే కాకుండా, పునరుద్ధరించబడిన గౌరవాన్ని పొందుతాడు. ఒక వైపు, సహజ వ్యవసాయం అధిక ఉత్పాదకతను నిర్ధారిస్తుందిబీ మరోవైపు, ఇది నేలను కాపాడుతుంది. సహజ వ్యవసాయం కేవలం ప్రత్యామ్నాయం కాదు, అది ముందుకు సాగే మార్గం.

'సహకార్ సంవాద్'లో జరిగిన సంభాషణ సహకారం ఇకపై పాడి లేదా క్రెడిట్ సొసైటీలకే పరిమితం కాదని స్పష్టం చేసింది. ఈ ఉద్యమం ఇప్పుడు ప్రతి గ్రామ గృహానికి చేరుకుంటోంది, ఇక్కడ ఆవు పేడను ఇకపై వ్యర్థంగా చూడరు, కానీ శ్రేయస్సుకు మూలంగా చూస్తారు. పశువుల పెంపకం మరియు సహజ వ్యవసాయం యొక్క కలయిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థను స్వయం సమృద్ధి యొక్క కొత్త శిఖరాల వైపు నడిపిస్తోంది. మహిళలు ఇప్పుడు పాల ఉత్పత్తిలో మాత్రమే కాకుండా సేంద్రీయ ఎరువులు మరియు సహజ పురుగుమందుల తయారీలో కూడా చురుకుగా పాల్గొంటున్నారు.

నేడు, భారతదేశంలోని మారుమూల గ్రామాల్లో సహజ వ్యవసాయ నమూనాలు రూపుదిద్దుకుంటున్నందున మరియు సహకార సంఘాలు సేంద్రీయ ఉత్పత్తుల బ్రాండింగ్ మరియు మార్కెటింగ్‌కు నాయకత్వం వహిస్తున్నందున, భారతదేశం తన వ్యవసాయాన్ని దాని మూలాలకు తిరిగి అనుసంధానిస్తున్నట్లు మరియు సహకారం ద్వారా పచ్చని, ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు పయనిస్తోందని స్పష్టంగా తెలుస్తుంది. సహకార్ సంవాద్ ద్వారా భారతదేశం అంతటా సహకార మహిళలతో షా పాల్గొన్నప్పుడు, అది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ఒక ఉద్యమం యొక్క వ్యక్తీకరణ. ఈ ఉద్యమం వెనుక సంవత్సరాల అంకితభావం, సంస్థాగత అంతర్దృష్టి మరియు లోతైన సాంస్కృతిక అవగాహన ఉన్నాయి. పరిపాలనా చతురతను తీసుకురావడమే కాకుండా, భారతీయ గుర్తింపులో అంతర్లీనంగా ఉన్న ప్రకృతితో సహకారం మరియు సామరస్యం యొక్క స్ఫూర్తిని కూడా అర్థం చేసుకునే నాయకత్వంలో ఇవన్నీ సాధ్యమయ్యాయి.

ఈ రోజు, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో మరియు అమిత్ షా మార్గదర్శకత్వంలో, 'సహకార్ సే సమృద్ధి' (సహకారం ద్వారా శ్రేయస్సు) నినాదం ఇకపై కేవలం నినాదం కాదు, ఇది భారతదేశ ఆర్థిక మరియు సామాజిక పరివర్తన యొక్క సజీవ వాస్తవికతగా మారుతోంది.

## రాష్ట్రంలో 390 కోట్లమేర సిఎమ్ రిలీఫ్ ఫండ్ పంపిణి : మంత్రి నాదెండ్ల



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** పేద మధ్య తరగతి కుటుంబాల్లో వైద్యం చేయించుకోలేనంత అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు, ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం లభిస్తుదని,ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 390 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మంత్రి నాదెండ్ల మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని 50 మందికి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఒనగూరిన ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి నాదెండ్ల మనోహర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించే విధంగా తీవ్రమైన వ్యాధులు సంక్రమించినప్పుడు, అవసరమైన వైద్య సేవలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ మంచి సంకల్పంతో, అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తోడ్పాటు అందించడం, ప్రజల అవసరాల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను తెలియజేస్తుందన్నారు. 50 మంది లబ్ధిదారులకు గాను 50 లక్షల 35 వేల 290 రూపాయల చెక్కులను అందజేశామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రెండు కోట్ల 90 లక్షల రూపాయలమేర, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందజేశామన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వం ప్రతి విషయాన్ని పారదర్శకంగా పరిశీలించి అమలు చేస్తుందన్నారు.

## విజయవాడ సిజిహెచ్ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ డి.తుకారాం



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు వైద్య పరమైన సేవలందించే సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సిజిహెచ్ఎస్) విజయవాడ వెల్నెస్ సెంటర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ దారవత్ తుకారాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో ప్రస్తుతం చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డాక్టర్ విద్య నుండి ఆయన ఛార్జ్ తీసుకున్నారు. డాక్టర్ తుకారాం గుంటూరు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతన బాధ్యతలు చేపట్టిన తుకారాంను గవర్నర్ పేట లోని సిజిహెచ్ఎస్ కార్యాలయంలో సెంట్రల్ ఎక్సైజ్,కస్టమ్స్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారాం మాట్లాడుతూ..ఉద్యోగులు, పెన్షనర్ల కు తాము అన్నీ విధాల అండగా ఉంటామన్నారు. సిజిహెచ్ఎస్ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. తుకారాంను కలిసి అభినందనలు తెలిపిన వారిలో సంఘం నేతలు గద్దె తిలక్, పి.ఎన్.వి.ప్రసాద్, పి భాగ్యరావు తదితరులు ఉన్నారు.

## ఐసీడీఎస్ ఉద్యోగుల వేతనాలు విడుదల చేయండి

**○ ప్రభుత్వానికి మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి**

**రాజమండ్రి (జర్నలిస్ట్ ఫైల్):** తిరుపతి ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు విడుదల చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి. శ్రీకాంత్ రాజు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటేరీకి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్న ఆర్ఏఏఎస్ (RAAS) అనే గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనను వెంటనే ఆమోదించాలని కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఇప్పటికే 2024–25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు పంపారని, వాటిపై ఇప్పటికీ స్పందన లేకపోవడం వల్ల ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులు ఏడాది నుంచి వేతనాలు లేక గడిపేస్తున్నారని సంఘం వాపోయింది. గతంలోనే పలు ప్రతినిధి బృందాలు పంపినా, సమస్య పరిష్కారం కాలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు 2024 మార్చి వరకు కొనసాగిందని, తర్వాత సిబ్బందికి వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. సిబ్బంది కుటుంబాలు ఆకలితో బాధపడుతున్నాయని, వారి జీవనోపాధి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేతనాలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేసి, ఉద్యోగుల కుటుంబాలను కాపాడాలని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.

# గుండె గుండెకు ఆరోగ్య భద్రత : ఎమ్మెల్యే నసీర్

**○ సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు ఆపన్నహస్తం**

**○ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**○ 30 మందికి రూ.33 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుండె గుండెకు ఆరోగ్య భరోసా దొరికింది. అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన అభాగ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం తోడై నిలిచింది. అనుకోని ఆపద చుట్టుముడితే సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ రూపంలో తమ కష్టం తీరిందనే ఓదార్పు ప్రతి గుమ్మాన్ని తాకింది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిధి పేదలకు పెన్నిధిగా మారింది. నియోజకవర్గంలో గురువారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో 30 మందికి రూ. 32,45,601 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని ప్రాణదీపమై సీఎం రిలీఫ్ ఫండ్ కాపాడుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నిరుపేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. జూలై నెలలో ఎల్ ఓసీల ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి రూ. 70,84,174 మంజూరు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటాయని అన్నారు. అడిగిన వెంటనే దేవుడిలా తమకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఇప్పించారని ఈ సందర్భంగా ఉద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాసరావు, మహంకాళి నరసింహారావు, వేల్పూరి కిరణ్, ఫటాన్ జమీర్, పఠాన్ మొహమ్మదా, గుడిపల్లి వాణి, ఐలా శ్రీనివాసరావు, కోటా పిచ్చిరెడ్డి, నాయుడు మధు, గంట మౌళిక,మొహమ్మద్ హాఫీజ్, నాగేశ్వరరావు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**○ ఉద్యోగుల హక్కుల సాధనలో ఇ.యు పోరాటం అభినందనీయం: బొప్పరాజు వెంకటేశ్వర్లు**




**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని, వీరి పోరాటాలకు ఎపిజెఏసీ అమరావతి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడ పీఎన్‌బీఎస్ బస్సుస్థానంలో ఆర్టీసీ ఇ.యు 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ, బాణాసంచాలు కాల్చుతూ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బొప్పరాజు మాట్లాడుతూ 1952లో స్థాపించబడిన ఈ యూనియన్ ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడిందని తెలిపారు. 2020లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయించడంలో కీలకపాత్ర పోషించిన ఇ.యునే అని గుర్తు చేశారు. విలీనంతో ఉద్యోగులకు కలిగిన కొన్ని నష్టాలను పరిష్కరించేందుకు గతంలో 92 రోజుల పాటు ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ముఖ్యమంత్రి కార్యదర్శికి లేఖ ఇచ్చామని తెలిపారు. బకాయిలు చెల్లింపులు, 12వ పీఆర్సీ, ఐఆర్ అంశాల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే ఉద్యోగుల్లో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇలాంటి యూనియన్‌ల పోరాటాలకు ఎపిజెఏసీ అమరావతి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన 14 వేతనాల సవరణల్లో 9 సార్లు ఇ.యు గుర్తింపు కాలంలో సాధించగలిగామని చెప్పారు. టీడీపీ హయాంలో 2015లో 43 శాతం, 2019లో 25 శాతం పిట్‌మెంట్ సాధించడంలో యూనియన్ కీలకపాత్ర పోషించిందని వివరించారు. ఆర్టీసీలో ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించకుండా ఆర్టీసీ యాజమాన్యమే నడిపించాలన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని విజయవంతం చేయాలంటే 10 వేల మంది సిబ్బంది నియామకానికి అనుమతులివ్వాలని, 3000 కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నారు. వైద్య సేవలు పాత విధానాల్లోనే కొనసాగించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించాలని, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని దామోదరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిజెఏసీ అమరావతి నేతలు, ఇతర ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఇక ఆర్టీసీ ఇ.యు రాష్ట్ర నాయకులు ఎం.డి. ప్రసాద్, ఎం.డి.ఏ. సిద్ధిక్, టీవీ భవాని, మందపాటి శంకరరావు, చక్రవర్తి, ఎస్‌కె మొహిద్దిన్, ఎస్‌వై నారాయణ, జీఎస్ నారాయణ, జోన్ కార్యదర్శి వై. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాగర్, విజయవాడ డిపో అధ్యక్షుడు బాబు, కార్యదర్శి రాధాకృష్ణతోపాటు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467